


# కౌముది పై మీ ప్రతిస్పందన

Cover design of September issue "KOUMUDI" is illuminating and your poetry enhanced it's beauty. You are arresting the readers with new features and different articles. Once again I appreciate your meticulous efforts.

I am very much thrilled to read the feature "TELUGU NAVALALLO THARUNIMANULU" by Smt.Jalandhara. It recalled my early school days at Machilipatnam. As my friends were die-hard fans of Smt.Yaddanapudi and Smt.Kousalyadevi, my favorite novelist is Smt.Latha. Mohanavamsi, Charithra Seshulu, Tiragabadina Devathalu and particularly Edaari Puvvulu are still fresh in my memory. After completion of her novel my throat used to choke with an un-known agony. Her works reach inner most recess of our heart to stir emotions. So why, her works were considered as literature and called as Latha Sahithyam, along with Sarath Sahithyam and Chalam Sahithyam. Such a rare and great honour was accorded to only her-self, a genius in literature. If Smt.Jalandhara didn't mind, I request her to give brief gist of the entire novel before going to analyse the charectors. Because she is dealing with classic novels. It is a bit difficult to recollect the story at once.

Sri.Gollapudi Maruthi Rao is another asset for "Koumudi".His articles are fascinating. I am a fan of Sri.Gollapudi. His style of narration is unique and heart touching. His novel "BAHULA PANCHAMI JYOTSNA" presents a beautiful psychological family drama. His articles in your magazine are very interesting. His article in this issue, "CINE RACHANA- NADU NEDU" is a reflection of to-days cinema industry. But, I disagree with his opinion about Directors. He expressed displeasure over present Directors for neglecting Writers to undertake shot division. To my knowledge, creation of a writer is implemented practically by the director. The scene conceived by a writer imagining particular location in his mind may not suit to the location, the Director selected. Then his shot division confuses the Director rather helping him. Though the location is selected prior to the shooting, there is no guarantee that particular scenes take place at that particular spot only. Because of various factors, the locations will be shifted at nick of the moment. Due to many reasons (may be artiste's dates, production cost and so on ), the Director is compelled to shoot the scene. How can a Director fallow the shot divisions of a writer in such a situation? These are practical reasons. Beyond these reasons, the important factor is CONCEPTION. Two minds never think the same. If a particular scene is given to different Directors, no two Directors divide the scene in the same pattern. It is because of the way of thinking. The same applies to the Writer and Director also. Previously many Writers dissatisfied with their Directors, attempted Direction by them-selves, without success. Sri.Athreya was also not an exception. Only few succeeded like Sri.Jandhyala. In olden days, the Directors used to keep binded script with shot divisions. Because the then Directors had grip over the locations where they are shooting. Those are the days of in-door shootings. Sets were designed by the Art-Directors as per the script and after Directors approval, they were erected, while taking various technical aspects in to consideration. Now days no one is erecting sets and shooting in the studios. Even now, veterans like Bapu go for shooting only after fixing the location. Days are changed. So with the people. It is just my opinion, not to find fault with Sri.Gollapudi. He is a versatile Writer and much acclaimed artiste. My respects to him.

***With Regards,***
***P.S.Narayana, Hyderabad***

I appreciate your laudable effort to introduce an online Telugu Magazine, which will enrich knowledge of writers like me. Kindly let me know if I can post some of my articles. Besides this I could not have access to all the articles published in this issue. Could you kindly enlighten me the procedure to have access to the full contents?

***With best wishes.***
***Yours cordially***
***"ANDHRA kEATS" & "Chatrapati" S.V.Rama Rao, Chatrapur 761020, Orissa, India.***

మీ మెయిల్ అందింది. ఇది మీరు తెలుగు వారికి పంపే ఒక అపురూపమైన కానుక, మీరు తెలుగు వారికి చేస్తున్న సేవకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు

*- షరీఫ్ మహబూబ్ , హైదరాబాదు*

సెప్టెంబర్ సంచికలోని కథలు రెండూ దేనికదే వైవిధ్యంతో కూడి ఆకట్టుకున్నాయి. మధ్యతరగతి మందు భాగ్యం లాంటి కథ రాయడం కత్తిమీద సాములాంటిది. ఒక వైపు నవ్విస్తూ, మరో వైపు చేదునిజాల్ని తెలియచేస్తూ, ఈ రెంటి మధ్యా మధ్య తరగతి మనస్తత్వాన్ని మరిచిపోకుండా -- అన్నింటినీ రచయిత చక్కగా సమన్వయించారు. నిజంగా ఇలా మాట్లాడే మనిషి ఒకరు మా వూళ్ళో ఉండేవాడు . ఆయన తాగి వచ్చిన నాడు మా వూళ్ళో పక్క ఇళ్ళవాళ్ళందరికీ పెద్ద కాలక్షేపం..! మంచి కథ అందించారు. అంతరంగం కథ కూడా సున్నితంగా వుంది. ముందులో ఎవరా మిత్రులు అన్న విషయం అర్థం కాలేదు. చివరిలో తెలిశాక పోలిక చాలా అర్థవంతంగా చూపించారు రచయిత్రి అనిపించింది..

*- బండ్ల రజనీ కుమారి, తెనాలి*

అంతరంగం కథ వ్రాసిన అరుణకాంతి గారి ఫోటో గానూ, పరిచయం గానీ వెయ్యలేదు..ఎందుచేత?

*పర్చా రవీంద్రబాబు , పసడినా, కాలిఫోర్నియా*

హేమ గారి సీరియల్ ఎప్పటిలానే మమ్మల్ని ఉ్రూతలూగిస్తోంది.. మళ్ళీ నెల ఎప్పుడొస్తుందా అని ఎదురుచూస్తున్నాం. ఇంత చక్కటి రచయిత్రి ఇంతకాలం ఎక్కడున్నారు? ఒకవేళ ఆవిడ రాసిన రచనలు మేము చదవలేదా? మళ్ళీ యద్దనపూడి గారి నవలలు చదివిన రోజులు గుర్తుకొస్తున్నాయి. హేమ గారికి అభినందనలు..

*- సమ్మెట లలిత , కువైట్*

హేమ గారి సీరియల్ ఇంకా ఎంతకాలం వస్తుంది? సస్పెన్స్ తట్టుకోలేకుండా ఉన్నాము.. పాత్రల మనస్తత్వాలని చాలా లోతుగా , సంఘటనల ద్వారా చెప్పకుండా చెబుతున్నారు. రచయిత్రికి నవలా రచనా టెక్నిక్ బాగా తెలుసు.. గ్రేట్..!

*- ఎ.ఎస్.వి.జ్యోతి , మినియాపోలిస్*

అలనాటి ఆణిముత్యంలో జలంధర గారి కథ కళ్ళవెంబడి నీళ్ళు తెప్పించింది.. చాలా విస్తృతమైన కథా కాలాన్ని, సున్నితమైన బంధాలనీ, అనుబంధాలనీ కొద్ది పేజీలలో అత్యంత హృదయంగమంగా రచించారు. కథ ముగించగానే మనసు బరువెక్కింది.

- *అయ్యగారి సాంబశివరావు, విజయవాడ*

జలంధరగారి కథలో మళ్ళీ, మళ్ళీ చదివించే సన్నివేశాలు చాలా ఉన్నాయి. మొట్టమొదటి వాక్యంలోనే పాఠకుల్ని కట్టిపడేశారు. దాదాపు నలభై ఏళ్ళ క్రిందటే ఇలాంటి కథ వచ్చిందంటే చాలా ఆశ్చర్యంగానూ,ఆనందంగానూ ఉంది. మాలాంటి ఈ తరం పాఠకులకి మీరందిస్తున్న అలనాటి కథలు నిజంగా ఆణిముత్యాలే..

- *ఆర్.కె. రత్నకుమార్, మేరీలాండ్*

విజేతలో ప్రసాద్ కైపగారి గురించిన వ్యాసం చాలా, చాలా ఆసక్తికరంగా ఉంది. ఒక తెలుగువాడు ఈ సరికొత్త రంగంలో ఉన్నతస్థాయికి చేరడం, అందునా భారతీయ సంస్కృతిలోంచి ప్రపంచానికి పాఠాలు చెప్పే ప్రయత్నాలలో విజయం సాధించడం..నిజంగా అభినందనీయం. వారిని ఒకసారి కలవాలని అనుకుంటున్నాను.

- *జగదీష్ పట్నాయక్ , శాక్రిమెంటో*

కౌముది రాగానే చదివేది విజేత వ్యాసాలే. ఒక్కొక్కరూ ఎలాంటి నేపథ్యాలనుంచీ, ఎన్ని ప్రతికూల పరిస్థితులనెదిరించి విజేతలయ్యారనే సంగతులు మీరు చాలా చక్కగా విశ్లేషించి అందిస్తున్నారు. మీ కృషిని మెచ్చుకుని తీరాలి.

*సుంకర కృష్ణమూర్తి , అల్బనీ, న్యూయార్క్*

మీరు కొత్తగా మొదలుపెట్టిన 'అ'సామాన్యులు శీర్షిక మీ పత్రికకే హైలైట్..మీ పత్రిక విడుదలైన రెండో రోజునే అతని గురించిన వార్తలు అన్ని పత్రికల్లో వచ్చాయి. అందరికంటే ముందుగా వార్తని అందించిన కౌముది ఆంధ్రప్రదేశ్ లోని పత్రికలకి ధీటుగా ఉంటోంది.

- *పి.రమాకాంతరావు , చెన్నై*

'అ'సామాన్యులు శీర్షికా, దానికి మీరు ఎడిటోరియల్ లో ఇచ్చిన ఉపోద్ఘాతం చాలా బావున్నాయి. మీ ఎడిటోరియల్స్ ఆలోచింపచేస్తున్నాయి.

- *జి.జె.ఉమారాణి, బెంగుళూరు*

చాటువుల గురించిన వ్యాసాలు చాలా విజ్ఞానదాయకంగా, వినోదపూర్వకంగా వుంటున్నాయి.

*అట్లూరి శ్రీనివాస మూర్తి, సన్నీవేల్, కాలిఫోర్నియా*

వసుంధర గారి వ్యాసాల్లో భక్తి, విజేత, అసామాన్యులు, మొదటి సినిమాల ద్వారా ఆసక్తికరమైన వ్యక్తుల పరిచయాలూ, వ్యాస కౌముది ద్వారా సాహితీ సంపదా, కథలూ, కవితలతో ఫిక్షనూ, పాఠకుల శీర్షికలతో జనాకర్షణా..మొత్తానికి కౌముదిని సర్వజనరంజకంగా తీర్చి దిద్దితున్నారు.. హేట్సాఫ్..

*- జగడాల నారీమణి , హైదరాబాదు*

సెప్టెంబరు 2007 సంచికలో వెల్చేరు చంద్రశేఖర్ గారి "మధ్య తరగతి మందు భాగ్యం" కథ చదివాను. ఈ కథలో వున్న సామెతలకీ, అవి ఉపయోగించిన తీరుకీ బాగా నవ్వొచ్చింది.

గొల్లపూడి మారుతీరావుగారి ఆర్టికల్లో ఒక తప్పు దొర్లింది. ఆయన "ఫేటల్ ఎట్రాక్షన్" సినిమా కథ టూకీగా చెబుతూ, అది "బేసిక్ ఇన్స్టింక్ట్" సినిమా కథ అని పొరపాటుగా రాశారు. అది కూడా కాస్త తప్పుగా రాసిన "ఫేటల్ ఎట్రాక్షన్" సినిమా కథ.

"విజేత" శీర్షికలో ప్రసాద్ కైప గారు పదమూడేళ్ళకే పదవక్లాసు పేసయ్యారని చదివి ఆశ్చర్యపోయాను. మరీ అంత చిన్న వయసులో పదవ తరగతి పబ్లిక్ రాయించాక, రెండవ క్లాసులో పేసయ్యారంటే, అదే గొప్ప అనుకోవాలి. అదీగాక ప్రసాద్ గారు పదవ తరగతి రాసినపుడు, మొదటి క్లాసూ, రెండవ క్లాసూ అనేవి లేవు. బహుశా వచ్చిన మార్కులను బట్టి, ఫ్లలానా క్లాసు అని అన్నారనుకోవాలి. ఇచ్చిన సంవత్సరాలను బట్టి చూస్తే, ఆయన పదవ తరగతి పబ్లిక్ ఫస్ట్ బేచ్ అని అర్థం అవుతోంది. పదవ తరగతి మూడో బేచ్ నించీ మాత్రమే ఫస్ట్ క్లాస్, సెకండ్ క్లాస్ అనేవి మొదలయ్యాయి. "రామాయణంలో పిడకల వేట" అంటే ఇలాంటి చిన్న విషయాల గురించి నేను రాయడమే!

వి. ఎస్. ఎస్ హేమ గారి "ప్రేమ లేని చోటు" సీరియల్ ఈ వారం మాత్రమే చదివాను. ఈ సీరియల్లో "నేను" అనే పాత్ర, అంత దౌర్భాగ్యురాలైన అత్త గురించి చెబుతూ, "అత్తగారు" అనీ, "అన్నారు" అనీ చాలా మర్యాదతో అనడం బొత్తిగా భరించలేని విషయంగా వుంది.

*- జె.యు.బి.వి ప్రసాద్, క్యూపర్టీనో*

Thank you very much for publishing the Maa Manchi Teachers article on Poondala Venkata Ramana Reddy by Hari Murthy. Poondala Venkata Ramana Reddy is my uncle. He is not only my uncle, but also a teacher, guide and supporter in my studies as well as my career. Currently I am working as a software engineer in USA.
I and my family want to thank you for publishing a very good article on my uncle in your Koumudi.

***Thank you,***
***Vasudeva Reddy***